

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 05 నవంబర్ 2025 పేజీలు 8




- గడువులోగా ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు పూర్తి చేయాలి
- కోదాడ,హుజూర్ నగర్ నియోజక వర్గాల సస్యశ్యామలమే లక్ష్యం
- ఆయకట్టు పెరుగుతుంది అని అనుకుంటే అదనపు నిధుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధం
- ఎత్తిపోతల పథకాల నిర్వాహణకు రైతు కమిటీలు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

## నాణ్యతలు లోపిస్తే కఠిన చర్యలు

**కోదాడ, మేజర్ న్యూస్ః**

కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గం నిర్మాణంలో ఉన్న ఎత్తిపోతల పథకాల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రాజీ పడితే సహించేది లేదని,కఠిన చర్యలు తీసుకుంటామని, రెండు నియోజకవర్గాలలో వ్యవసాయ భూములు అన్ని సస్యశ్యామలం చేసి రైతుల కళ్ళలో ఆనందం నింపేందుకే ఎత్తిపోతల పథకాలు చేపట్టామని,ఆయకట్టు పెరుగుతుంది అనుకుంటే స్వల్ప మార్పులకు ఆదేశాలు ఇస్తున్నానని, అవసరమైతే అదనపు నిధుల మంజూరికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని,నిర్మాణాల పురోగతిని ప్రతి నెల పర్యవేక్షిస్తానని ,నగదు చెల్లించిన భూములను సత్వరమే స్వాధీనం చేసుకోవాలి అని,ఎత్తిపోతల పథకాల పర్యవేక్షణకు రైతు కమిటీలు వేసి చైర్మన్, వైస్ చైర్మన్ తో సహా పది మందితో కమిటిలు వేస్తామని భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాలలో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాలపై మంగళవారం హైదరాబాదులోనిడాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలోకోదాడ శాసనసభ్యురాలు పద్మావతి ఉత్తం రెడ్డి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్,ఇ.ఎన్.సి లు అంజద్ హుస్సేన్,శ్రీనివాస్, రమేష్ బాబులతోపాటు హుజుర్నగర్ కోదాడ నియోజక వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులు,నీటిపారుదల శాఖాధికారుల తో సమీక్ష నిర్వహించారు.హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని మహాత్మాగాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ఎత్తిపోతల పథకంతో పాటు జవహర్ జానపహాడ్ బ్రాంచ్ కెనాల్ ,బెట్టే తండా,నక్కగూడెం,రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకాల పురోగతి తో పాటు, హుజుర్నగర్ లో నిర్మిస్తున్న నీటిపారుదల శాఖా కార్యాలయ భవన పురోగతిపై ఆయన సమీక్షించారు. అదేవిధంగా కోదాడ నియోజకవర్గ పరిధిలోని రెడ్లకుంట, రాజీవ్ శాంతినగర్,ఆర్-9,మోతే ఎత్తిపోతల పథకాలతో పాటు కోదాడ లో నిర్మిస్తున్న నీటిపారుదల శాఖా కార్యాలయ భవన నిర్మాణం పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాల ద్వారా నిర్దేశిత ఆయకట్టుకుబనుకుని ఉన్న భూములుసేద్యంలోకి వస్తాయని భావిస్తే ఎత్తిపోతల పథకాల సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. మైనర్ మార్పులతో ఆదనపు ఆయకట్టు సేద్యం లోకి వచ్చేందుకు అయ్యే అదనపు నిధులను సమకూరుస్తానాని ఆయన వెల్లడించారు.ఎత్తిపోతల పథకాలనిర్మాణాల నిమిత్తం ప్రభుత్వం భూసేకరణ నిర్వహించి రైతులకు నగదు చెల్లింపులు జరిపిన భూములను సత్వరమే అధికారులు స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. పంటకు పంటకు మధ్యలో ఉండే సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.ఆయకట్టు రైతాంగం పెంచు కున్న ఆశలు అమలులోకి రావాలి అంటే నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయడమే నని ఆయన పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు నివారణ**

**ప్రమాదాల నివారణకు గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీలు**

**-జిల్లా ఎస్పీ కె. నర్సింహా**



**తిరుమలగిరి, మేజర్ న్యూస్ః**

రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా సూర్యాపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు జిల్లా ఎస్పీ కె. నర్సింహా కట్టుదిట్టమై ఏర్పాట్లు చేస్తున్నారు. అందులోభాగంగా నాగారం సర్కిల్ పరిధి సూర్యాపేట,జనగామ జాతీయ రహదారిపై అర్వ పల్లి, నాగారం, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాద స్థలాలనుమరియు బ్లాక్ స్పాట్స్ అయిన తిరుమలగిరి ఎక్స్‌రోడ్డు,తొండ గ్రామం, జిబి తండ స్టేజి, ఫాతిమా స్కూల్, ఫనిగిరి, డి. కొత్తపల్లి, అడవివెంల క్రాస్ రోడ్, తిమ్మాపురం, అర్వపల్లి జంక్షన్ లను డిఎస్పి ప్రసన్నకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు రోడ్డు అథారిటీ సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోడ్డు భద్రత కమిటీలకు పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి క్షేత్ర స్థాయి లో రోడ్డు భద్రత ప్రమాదాల (మిగతా వార్త 2వ పేజీలో)

## ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**ఆలేరు,మేజర్ న్యూస్:**

ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ వర్షంకారణంగా ధాన్యంతడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,రైతులుఎల్లప్పుడూఅప్రమత్తంగా ఉండాలని,ఈ అకాల వర్షాలు ఎప్పుడెప్పుడు వస్తాయో చెప్పలేమని సూచించారు.ధాన్యపు కుప్పలను టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలని ఆయన ఆదేశించారు.ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేయబడిందీ,సంబంధిత వివరాలు టాబ్ ఎంట్రీలో పూర్తి అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులు ప్రతి రోజు ధాన్యం తేమశాతం పరిశీలించి,ఆ ధాన్యాన్ని కాంటా వేసి కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలి అని కలెక్టర్ ఆదేశించారు.ఈ కొనుగోలు కేంద్రంలో వచ్చే సీజన్ వరకు రైతులు సేద తీరేందుకు కావాల్సిన అన్ని వస



తులు ఏర్పాటుచేయాలని తహసీల్దార్‌కు సూచించారు.

## విద్యార్థులకు సృజనాత్మకత అవసరం



**సెట్విన్ ఆధ్వర్యంలో స్వల్పకాలిక వృత్తులపై శిక్షణ**

**ప్రతి విద్యార్థి ఏదో ఒక వృత్తి విద్యలో శిక్షణ పొందాలి**

**పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధన కు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః**

విద్యార్థులకు అకాడమిక్ విద్య తో పాటు, ఒకేషనల్ కోర్సులు, సృజనాత్మకత అవసరమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలలు ,9 ,10 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒకేషనల్ కోర్సులలో శిక్షణ ఇవ్వడంలో భాగంగా ముందుగా వాటిపై అవగాహన కల్పించి అనంతరం సెట్విన్ ఆధ్వర్యంలో స్వల్పకాలిక వృత్తులపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రాంనగర్ లో ఉన్న అల్పసంఖ్యాక (మిగతా వార్త 2వ పేజీలో)

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

## ఎస్పీ నరసింహ

**నాగారం, మేజర్ న్యూస్:**



జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుని ముందుకు వెళుతుందని దీనిలో భాగంగా ఈరోజు నాగారం సర్కిల్ పరిధి సూర్యాపేట జనగామ జాతీయ రహదారిపై అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో గల రోడ్డు ప్రమాద స్థలాలను మరియు బ్లాక్ స్పాట్స్ తిరుమలగిరి ఎక్స్ రోడ్డు, తొండ గ్రామం, జిబి తండ స్టేజి, ఫాతిమా స్కూల్, ఫనిగిరి,డి.కొత్తపల్లి, అడవివెంల క్రాస్ రోడ్, తిమ్మాపురం, అర్వపల్లి జంక్షన్ లను డిఎస్పి ప్రసన్నకుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు రోడ్డు అథారిటీ సిబ్బందితో కలిసి ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు రోడ్డు భద్రత కమిటీలకు పలు సూచనలు సలహాలు అందించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి క్షేత్రస్థాయిలో రోడ్డు భద్రత ప్రమాదాలనివారణకమిటీలను ఏర్పాటుచేస్తున్నామని అన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలు పోకుండా ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్లాలని అందుకోసం ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ముఖ్యమైన కూడళ్ళు,రోడ్డు క్రాసింగ్‌లు, గ్రామాల వద్ద, మూల మలుపుల వద్ద ఎక్కువ మొత్తంలో లైటింగ్ పెంచాలని స్పీడు నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో ప్రమాదాల కు గల కారణాలను నివృత్తి చేసుకొని లోపాలను సవరించడం చెట్ల పొదలు తొలగించడం, లైటింగ్స్ ఏర్పాటు చేయడం, బారికెట్స్ ఏర్పాటు చేయడం, డైవర్షన్ గుర్తులు, రోడ్డు నిబంధనల సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడం లాంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణసమయంలో వాహనదారులు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తప్పుడు మార్గంలో వాహనాలను నడపవద్దని కోరారు. అజాగ్రత్త అధిక వేగం కారణంగానే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని కోరారు. వ్యవసాయ సంబంధ పనులకువెళ్లే రైతులు తప్పుడు మార్గంలో వెళ్ళవద్దు అని సూచించారు. ప్రయాణ సమయంలో మనం తీసుకున్న జాగ్రత్తలు ప్రాణాలు కాపాడుతాయని అశ్రద్ధగా ఉంటేరోడ్డుప్రమాదాలను బారిన పడతారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్,సిఐ నాగేశ్వరరావు, స్థానిక ఎస్సైలు,తిరుమలగిరి మున్సి పాలిటీ మున్సిపల్ కమిషనర్, నేషనల్ హైవే ప్రాజెక్టు మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా యాదవుల సదర్ సమ్మేళనం

## -సదర్ కమిటీ అధ్యక్షుడు ఈడుదుల కేశవులు యాదవ్

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



మండలపరిధి దండు మల్కాపూరం గ్రామంలో శ్రీ గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా యాదవుల సదర్‌సమ్మేళనం నిర్వహించారు. తోలుత దున్నరాజులకు అలంకరణ పూజలు చేసి సభ ప్రాంగణంకి డీజే శబ్దలతో తీసుకొచ్చారు. ఈ వేడుకకు ముఖ్యఅతిధులుగా యాదవ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్,యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యదవ్,బండారి నర్సింహా, మల్లికార్జున దేవస్థాన కమిటీ అధ్యక్షుడు ఆవుల ఏసుయాదవ్,పాక చిరంజీవియాదవ్,పబ్బురాజు గౌడ్, అందోల్ మైసమ్మ చైర్మన్ చిలుకురి మల్లారెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఉపసర్పంచ్ మల్యాజ్గిరి కృష్ణ హాజరయ్యారు.పాల్గొని మాట్లాడారు యాదవ ఐక్యత సదర్ సమ్మేళనం వేడుక అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘ గ్రామ అధ్యక్షుడు చింతల ఎల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఈడదుల బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి సాగర్ల వినయ్, కోశాధికారి ఈడుదుల ఇంద్రసేన, సభ్యులు బోయిని గోపాల్, ఈడుదుల నరేష్,గోపనగోని నగేష్,గొలుసుల శ్రీశైలం,కతరగోని శివ, సదర్ నిర్వహణ అధ్యక్షుడు ఈడుదుల కేశవులు యాదవ్,ఈడుదుల రంజిత్, రాజేష్, కొత్త మహేష్ యాదవ్, బోయిని రాము యాదవ్,పెంబళ్ల శ్రీకాంత్, బోయిని హరీష్ యాదవ్,మల్లికార్జున నిర్వహణఅధ్యక్షుడు ఈడుదుల విజయ్, రాంప్రసాద్ యాదవ్,ఈడుదుల సురేష్ యాదవ్,గోపి లక్ష్మయ్య, ఈడుదుల ఎర్రయ్య, గోపనగోని పర్వతాలు,హరిప్రసాద్ యాదవ్, ఎర్రయ్య యాదవ్, ఈడుదుల మస్తాన్ బాబు,నార్లకొండ మాసయ్య, బోయిని లింగస్వామి, ఈడదుల ఆగయ్య యాదవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం పరిశీలన..

**నూతనకల్, మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిధిలోని యడవల్లి మండల పరిషత్ ఉన్నత పాఠశాలలను మండల తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీతతో కలిసి మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా నెలవారిగా వచ్చే స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.నిలువ ఉన్న స్టాకుని శుభ్రంగా ఉన్న ప్రదేశాలలో ఉంచవలనని సూచించారు.సన్న బియ్యం వండుతున్నారా లేదా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరియైన మెనూ ప్రకారం భోజన సదుపాయం కల్పించాలని ఉపాధ్యాయులకు నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు

**నాగారం, మేజర్ న్యూస్:**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగారం యందు ఆఫీస్ సబారీనేట్ గా పనిచేసిన ముండ్ల వెంకమ్మ పదవీ విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఆరోగ్య ఉద్యోగులు, ఆశ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు మాట్లాడుతూ బదిలీ, పదోన్నతులు, పదవీ విరమణ సహజంగా జరుగుతువుంటాయనిపదవీ కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి సేవలు చేసినట్లయితే ప్రజలలో, అధికారుల నుండి పేరు ప్రతిష్టలు, గుర్తింపు పొం దవచ్చునని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి మాలోతుబిచ్చునాయక్, డాక్టర్ హర్షవర్ధన్, పిహెచ్ఎన్ అరుణ కుమారి, సూపర్‌వైజర్లు వినోద,రామచంద్రూ,నజియా, నర్సింగ్ ఆఫీసర్ సుజాత,రాజీవ్ సరస్వతీ ,యాదగిరి, ప్రవీణ్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదాల నివారణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలు పోకుండా ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్లాలని అందుకు ప్రణాళికలు తయారుచేయాలనీ ఆదేశించారు. ముఖ్యమైన కూడళ్ళు, రోడ్డు క్రాసింగ్‌లు, గ్రామాల వద్ద, మూలమలుపుల వద్ద ఎక్కువ మొత్తంలో లైటింగ్ పెంచాలని స్పీడు నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో ప్రమాదాలకు గల కారణాలను నివృత్తి చేసుకొని లోపాలను సవరించడం చెట్ల పొదలు తొలగించడం, లైటింగ్స్ ఏర్పాటు చేయడం, బారికెట్స్ ఏర్పాటు చేయడం, డైవర్షన్ గుర్తులు, రోడ్డు నిబంధనల సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రయాణ సమయంలో వాహనదారులు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తప్పుడు మార్గంలో వాహనాలను నడపవద్దని కోరారు. అజాగ్రత్త అధిక వేగం కారణంగానే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని కోరారు. వ్యవసాయ సంబంధ పనులకు వెళ్లే రైతులు తప్పుడు మార్గంలో వెళ్ళవద్దు అని సూచించారు. ప్రయాణ సమయంలో మనం తీసుకున్న జాగ్రత్తలు ప్రాణాలు కాపాడుతాయని అశ్రద్ధగా ఉంటే రోడ్డు ప్రమాదాలను బారిన పడతారని అన్నారు. ఈ కార్యక్రమం డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నాగేశ్వరరావు, స్థానిక ఎస్సైలు, తిరుమలగిరి మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్, నేషనల్ హైవే ప్రాజెక్టు మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సృజనాత్మకత అవసరం

(మొదటి పేజీ తరువాయి)



వర్గాల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలలో ఒకేషనల్ ట్రైనింగ్ పై విద్యార్థినిలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మారుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను చదువుతోపాటు, ఒకేషనల్ కోర్సులలో అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉందని, అంతేకాక వారికి క్రియేటివిటీ కలిగించాల్సిన అవసరం ఉందని అన్నారు . ఇంజనీరింగ్, మెడిసిన్ లలో సైతం కొత్త టెక్నాలజీ అభివృద్ధి కావడం వల్ల అనేక మార్పులు చేసుకుంటున్నాయని ,భవిష్యత్తులో పోటీ పరీక్షలు ఎదుర్కొనేందుకు ఇవి విద్యార్థులకుబాగా ఉపయోగపడతాయని, అందువల్ల వీటినిదృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ , కేజీబీవీ కళాశాలలు, పాఠశాలల్లో చదివే ఇంటర్, 9, 10 తరగతులవిద్యార్థులకు బ్యాచులవారిగా సెట్విన్‌ద్వారా ఓకేషనల్ శిక్షణ పై వారి విద్యాసంస్థల్లోనే శిక్షణ ఇస్తామని తెలిపారు.సెట్విన్ ద్వారా ఇచ్చే కోర్సులలో వెబ్ ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిఫికేషన్, ఎడ్యుకేషనల్, టెక్నికల్ కోర్సులు ఎన్నో ఉన్నాయని తమ అభ్యర్థన మేరకు సెట్విన్ మొత్తం ఫీజులో సగం ఫీజు రాయితీగా ఇవ్వనుందని, తక్కిన 50%ఫీజునుకూడా కట్టలేని నిరుపేద విద్యార్థులకు జిల్లా యంత్రంగా తరఫున ఫీజు చెల్లిస్తామని తెలిపారు.సెట్విన్‌ద్వారా వారంలో నాలుగు రోజులు ఓకేషనల్ కోర్సులపై శిక్షణ నిర్వహిస్తామని, కేవలం రెండు నెలల నుండి ఆరునెలల వరకు మాత్రమే శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, పాఠశాల పూర్తయిన తర్వాత ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందువల్ల ప్రతి విద్యార్థి ఏదోఒక వృత్తివిద్యలో శిక్షణపొందాలని కోరారు. విద్యార్థులు వారికి ఇష్టం ఉన్న కోర్సులను ఎంపిక చేసుకుని శిక్షణ పొందవచ్చుని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సెట్విన్ ద్వారా నిర్వహించే కోర్సులు, క్యారియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు.విద్యార్థులు జీవితంలో మంచి స్థానాన్ని పొందేందుకు పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధన కు కృషి చేయాలని, బాగా చదువుకోవాలని చెప్పారు. ఇటీవలకాలంలోమహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఇటీవల దేశ మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ సాధించడాన్ని ఆమె గుర్తు చేయడమే కాకుండా, నిఖత్ జరీనా లాగ విద్యార్థినిలు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఏది సాధించాలన్న మానసికంగా దృఢంగా ఉండాల్సిన అవసరం ఉందని, చిన్నచిన్న వృత్తులు, ఉద్యోగం ద్వారానే భవిష్యత్తులో సమాజంలో ఉన్నత పదవులు, ఉన్నత స్థానాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ సంవత్సరం వార్షిక పరీక్షలలో మొదటి రెండు స్థానాలలోనిలిచే ఇంటర్మీడియట్ తొమ్మిదిపది తరగతుల విద్యార్థులకు దేశంలో వారు కోరుకున్న చోటుకు విమాన ప్రయాణంతోపాటు రెండు రోజులు ఉచిత భోజనం వసతి సౌకర్యం కల్పిస్తామని అలాగే బాగా చదువు చెప్పిన టీచర్లకు కూడా ఈ సౌకర్యం కల్పిస్తామని అందువల్ల బాగా చదవాలని కలెక్టర్ కోరారు. ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, డీఈఓ బిక్షపతి, తదితరులు మాట్లాడారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్,సెట్విన్ ప్రతినిధి రేణుక, ప్రిన్సిపల్ కుబ్రా ,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని కోరుతూ మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి కార్యాలయం ముందు విద్యార్థులు ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మం పాటి శంకర్,జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ లు మాట్లాడుతూ విద్యార్థుల కు ఇవ్వాల్సిన స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై రాష్ట్ర క్యాబినెట్లో చర్చించాలని, డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పైన కపట ప్రేమ నటిస్తూ కేవలం హంగులు ఆర్భాటాలకే రాష్ట్ర ప్రభుత్వం పరిమితమవుతూ విద్యార్థులను మోసం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగారూ. 8 వేల కోట్లు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేవరకు పోరాటాలతో ముందుకు కొనసాగుతామన్నారు. రాష్ట్రంలో ఒకవైపు ప్రవేట్ కళాశాలలు రియంబర్స్మెంట్ కొరకు బంద్ నిర్వహిస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలను బ్లాక్ మెయిల్ చేయిస్తూ విజిలెన్స్‌దాడులు నిర్వహిస్తూ,ప్రైవేట్ కళాశాలలను వేధిస్తున్నారు. స్కాలర్షిప్ ఫీజు రేయింబర్స్మెంట్ ని విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వ చేస్తుందని వారు ఆరోపించారు. ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులకు కళాశాలలో సర్టిఫికెట్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందని విద్యా వ్యవస్థని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అణిచివేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ కుర్ర సైదా నాయక్,కోరే రమేష్,బుడిగ వేంకటేష్,ముస్కు రవిందర్,మారుపాక కిరణ్,మూడవత్ జగన్ నాయక్,సైఫ్,నవదీప్,న్యూమన్,రియాజ్, సాయి వెంకట్ అఖిల్ మహేష్ బాబు కార్తీక్ సంపత్ వర్షిత్ రామలింగం రాజేష్,మల్లేష్ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.




## నేడు ఉచిత వస్త్రధాన కార్యక్రమం

**మునగాల, మేజర్ న్యూస్ :**



మండలపరిధిలోనినరసింహపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జరిగే శ్రీ కోదండరామస్వామి తిరు కళ్యాణం పురస్కరించుకొని శ్రీ కోదండరామ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు వికలాంగులకు మహిళలకు. దాతల సహకారంతో ఉచిత వస్త్రధాన కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇప్పటికే వివిధ గ్రామాల్లోఉన్న.లబ్ధిదారులను ఎంపికచేసినట్లు. సేవాసమితి అధ్యక్షులు వేమూరి సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రతిఏటా కార్తీక పౌర్ణమి సందర్భంగా జరిగే కళ్యాణాన్ని పురస్కరించుకొని గడిచిన 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఈ సంవత్సరం కూడా దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేసినట్టు. సత్యనారాయణ తెలిపారు.

## నూతన తహసిల్దారుగా విజయలక్ష్మి

**చింతపల్లి, మేజర్ న్యూస్:**




చింతపల్లి నూతన తహిసిల్దార్ గా పందాల. విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ ఎస్టేట్ మేనేజర్ జిహెచ్ఎంసి హైదరాబాద్ నుండి బదిలిపై ఇక్కడికి వచ్చినట్లు ఎమ్మార్వో తెలిపారు. ఇక్కడ పనిచేసిన రమాకాంత్ శర్మ బదిలీపై చండూర్ కు వెళ్ళారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమన్నారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వోకి డిప్యూటీ ఎమ్మార్వో హర్షద్. మహమ్మద్, ఆర్ ఐ లు,అధికారులు,, సిబ్బంది ,ప్రశాంత్, శివ, నరసింహ శుభాకాంక్షలు తెలిపారు.

## తూములో తాటి మొద్దులు తొలగింపు

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మండలంలోని వెలగలగూడెం గ్రామం సమీపంలోని ఎర్రగుంట చెరువుకు వచ్చే తూము మొత్తం తాటి మొద్దులు చెత్త ఇరుక్కోవడంతో నీటి ప్రవాహం నిలిచిపోయింది. దీంతో చెరువు ప్రాంతం నిండిపోయి సమీపంలోని పంట పొలాలు మునిగిపోయాయి. అలాగే పక్కన ఉన్న కూలీల గుడిసెలు కూడా నీటిలో మునిగిపోయి గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న మంగళవారం తన స్వంత ఖర్చులతో జెసిబి యంత్రాన్ని తీసుకువచ్చి చెరువులో ఇరుక్కున్న తాటి మొద్దులను చెత్తను తొలగించారు. చెరువుకు కలిసే కాలువల్లో స్తంభించిన మట్టిని, చెట్ల కంపను తొలగించడంతో నీరు సులభంగా పారింది. చెరువులో ఒత్తిడి తగ్గి, పొలాల్లో నీటి మునక తగ్గి, కూలీల గుడిసెలు కూడా మళ్లీ సురక్షితంగా మారాయి. గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న చర్యను అభినందించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడటం మనందరి బాధ్యత అన్నారు. ప్రభుత్వం, అధికారులు ఇలాంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు తీసుకోవాలనీ కోరారు.

## దోపిడీ చేస్తున్న వరికోత యంత్రాల ఏజెంట్లు

**నేరేడుచర్ల మేజర్ న్యూస్**



వరి కోత యంత్రాల ఏజంట్ల పేరుతో రైతులను దోపిడీ చేస్తున్న ఏజెంట్ల నుంచి, రైతాంగాన్ని కాపాడాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ స్థానిక తహసీల్దారు ను,వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. సుదూర ప్రాంతాల నుంచి వరి కోత యంత్రాలను గంటలకు 2500 చెల్లిస్తామని గంటకు వంద రూపాయలు కమిషన్ ఇచ్చే ఒప్పందంతో వరి కోత యంత్రాలు తెచ్చి వాతవారణ పరిస్థితులను చూసి 3500 నుంచి 4000 రూపాయలు వసూలు చేస్తూ రైతులు నిలువురా దోపిడీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వరి కోత యంత్రాల ఏజెంట్లకు, రైతులకు వివిధ రాజకీయ పక్షాలను రైతు సంఘాలతో కూడిన సమావేశం ఏర్పాటు చేసి అందరి సమక్షంలో ఒక ధర నిర్ణయించి ఆధర కంటే మించి ఎవరు వసూలు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వారి వెంట ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను సామాజిక కార్యకర్త మంద భిక్షం తక్కెళ్ళ నాగార్జున ఉన్నారు.

## పేట జిల్లా వైద్యాధికారిగా డాక్టర్ పెండెం వెంకట రమణ



**సూర్యాపేట ప్రతినిధి మేజర్ న్యూస్**

సూర్యాపేట జిల్లా వైద్యా శాఖాధికారిగా డాక్టర్ పెండెం వెంకట రమణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళ వారం ఉత్తర్వులు జారీ చేశారుప్రస్తుతం ఈ యన జిల్లాటీకాలఅది , కారిగా పనిచేస్తు న్నారు. ఒకటి రెండు రోజుల్లో బాధ్యతలు తీసుకొను న్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు

**హుజూర్నగర్ టౌన్ మేజర్ న్యూస్**




రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హుజూర్నగర్ సిఐ చరమందరాజు అన్నారు హుజూర్నగర్ పట్టణమంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆటో , లారీ డ్రైవర్ల ,పలు గ్రామాల ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వేగంగా పోయి ప్రమాదాలను కొన్ని తెచ్చుకోవద్దని అన్నారు మద్యం సేవించి వాహనాలునడపొద్దు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు గురికా వద్దన్నారు. లైసెన్సులు కలిగి కండిషన్లో ఉన్న ఆటోలను మాత్రమే నడపాలని కోరారు మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పమన్నారు ఈ సదస్సులో స్థానిక ఎస్సై మోహన్ బాబు ఆర్ అండ్ బి అధికారులు ఆటో డ్రైవర్లు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మునుగోడు బీజేపీ శ్రేణులు విస్తృత ప్రచారం

**మునుగోడు,మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం సాధించేందుకు మునుగోడు మండలం బీజేపీ శ్రేణులు మంగళవారం విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు గృహ గృహాన ప్రచారం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మోస పూరిత హామీలను వివరిస్తూ,అన్ని హామీలు నెరవేరాలంటే బీజేపీ కమలం గుర్తుకు ఓటు వేయాలన్నారు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షుడు కొత్త శంకర్,బిజెపి సీనియర్ నాయకులు మరియు కల్వకుంట్ల తాజా మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం,యువ నాయకులు బీసం కృష్ణ,ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు పందుల యాదయ్య తదితరలు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్:**

రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్ల సమ స్యలపరిష్కారసాధనకై ఈనెల ఏడవతేదీన తలపెట్టిన ధర్నా ను విజయవంతం చేయాలని కోరుతూమంగళవారం నాడు సంఘం బాధ్యులు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా చౌక్ లో సమస్యల సాధన కోసం ఈ కార్య క్రమాన్నితీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. నారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, కేశవరెడ్డి, ఇంద్రారెడ్డి, ఎం. సీత కళ్యాణి, ఈశ్వరయ్య, సాంబ శివరావు, కే. బాలాజీ, సి హెచ్. రవి, నర్సిరెడ్డిఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పాస్ పోర్ట్ పోయినది**

మహమ్మద్ ముజాహిద్ అలీ తండ్రి పేరు మహమ్మద్ మక్సూద్ అలీ నా యొక్క పాస్ పోర్ట్ హయత్ నగర్ నుండి భూదాన్ పోచంపల్లికి బస్సులో వచ్చే సమయంలో నా యొక్క పాస్ పోర్ట్ పోయినది ఎవరికైనా దొరికితే యొక్క నెంబర్ కి 7207340740 ఇవ్వగలరని కోరుతున్నాను.

# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**చిట్యాల, మేజర్ న్యూస్ః**

ఉదయ సముద్రం ప్రాజెక్టు కాలువ కింద వట్టిమర్తి గ్రామంలో భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నాడు ఆయన రైతులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం చిట్యాల , నార్కట్ పల్లి మండలాల పరిధిలో వట్టిమర్తి తో పాటు ఇతర గ్రామాల లో త్రవ్వే కాలువల కింద భూములు కోల్పోయిన రైతులకు భూ సేకరణ చట్టం 2013 ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని కోరారు..తగిన నష్టపరిహారం ప్రకటించక పోతే రాజకీయాలకు అతీతంగా సిపిఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళనలు చేపట్టవలసి వస్తొందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ యం పి పి జొర్రీగల శ్రీనివాసులు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు




ఐత రాజు నర్సింహా, మండల నాయకులు చింతపల్లి క్రిష్ణయ్య,లడే రాములు,దూదిగామ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలకుడికి ఆకు పూజ

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః**



యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమల పాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పత్తి రైతులపై సీసీఐ విధించిన ఆంక్షలు ఎత్తివేయాలి

**ఆలేరు,మేజర్ న్యూస్ః**



పత్తి పంట సాగు చేస్తున్న రైతులపై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) విధించిన నూతన నిబంధనలను తక్షణం ఎత్తివేయాలని సీపీఎం ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ డిమాండ్ చేశారు.ఆలేరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పత్తిని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసే విషయంలో సీసీఐ అనేక నిబంధనలు విధించింది.తాజాగా ఎకరాకు 7 క్వింటాళ్లకు మించి పత్తిని విక్రయించరాదనే కొత్త ఆంక్ష రైతులపై మరో పిడుగు వలె పడింది అని పేర్కొన్నారు.ఇప్పటివరకు ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేసేవారని,దాన్ని 7 క్వింటాళ్లకు పరిమితం చేయడం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు.సీసీఐ కేంద్రాల్లో క్వింటాల్‌కు ?8,110 మద్దతు ధర లభిస్తున్నప్పటికీ,ఈ పరిమితి నిబంధన రైతులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెడుతోంది అని విమర్శించారు.అలాగే ఈ సంవత్సరం 'కపాస్ కిసాన్ యాప్' ద్వారా స్లాట్ బుకింగ్ తప్పనిసరి చేయడం వల్ల కూడా రైతులు సాంకేతిక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమావేశంలో నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, గ్యార భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి : ఖలీల్ అహ్మద్

**నడిగూడెం మేజర్ న్యూస్ :**



దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో ఈ నెల 7 పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద చేపట్టి భారీ నిరసన దీక్ష గోడ పోస్టర్లను పెన్షనర్లతో కలిసి ఆవిష్కరించారు.ఈ నెల 7న చేపట్టిన దీక్షకు పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు బాలాజీ నాయక్,ఇబ్రహీం,అప్పిరెడ్డి, అంజయ్య,అనంతరాములు,వెంకటరెడ్డి, నరసింహారావు,రాములు, సైదులు, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శేషయ్య పంతులు వర్ధంతి

**మోటకొండూరు మేజర్ న్యూస్**



మోటకొండూరు: ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ రెడ్డిగంటి శేషయ్య 18వ వర్ధంతిని సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శేషయ్య నగర్‌లోని స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలాగని సత్యనారాయణ, మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నైజాం పాలనకు, భూస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడి పేదలకు భూములు పంపిణీ చేసిన శేషయ్య పంతులు సేవలను నాయకులు స్మరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆలేటి బాలరాజు,పాండు బీరకాయల మల్లేశ్, సుధగాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల రూపాయలు విరాళం అందజేత

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు ఏపూరు శ్రవణ్ కుమార్ హన్మకొండ వాస్తవ్యులు శ్రీ స్వామి వారి నిత్యాన్న పథకమునకు 8 ఎనమిది లక్షల రూపాయలు, గరుడ ట్రస్ట్ నకు 2 రెండు లక్షల రూపాయలు కలిపి మొత్తము 10 లక్షలు రుపాయల విరాళము చెక్కును కార్యనిర్వాహణాధికారి రవికి అందజేశారు.

## ఐకేపీ కేంద్రం ఏర్పాటు చేయాలని రైతుల వినతి

**పెన్‌పహాడ్,మేజర్ న్యూస్**



మండల పరిధిలని సింగారెడ్డిపాలెంలో రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం తాసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాధా, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం అంజయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాటాడుతూ.. గ్రామంలో ఆరు సంవత్సరాల నుండి సంఘ బంధ సభ్యుల ఆధ్వర్యంలో ఐకేపీ కేంద్రాన్ని విజయవంతంగా నడిపించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా తమ గ్రామంలో ఐకేపీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి తమ సమస్యలను తీర్చాలని కోరారు. వేరే గ్రామానికి వెళ్లి ధాన్యం అమ్మాలంటే ఇబ్బం దులు తలెత్తుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగలింగం, పేర్ల లింగయ్య, హేమాద్రి, నల్లయ్య, సైదులు, గుండాల లింగయ్య, ఖమాంపటి లింగయ్య, గోపి, రామయ్య, పేర్ల వెంకన్న, చిన్న నాగయ్య, మహేశ్, సైదులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బీబీనగర్,మేజర్,న్యూస్:**



మండలంలోని పెద్ద పలుగు తండా గ్రామ పంచాయతీ పరిధి లోని చిన్న పలుగు తండా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బానోత్ కోటమ్మ కుటుం బానికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ వంతు సహాయంగా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మూడవత్ వాణి వీరు నాయక్,బానోత్ కవి నాయక్,బానోత్ బినా నాయక్, ధరావత్ శ్రీకాంత్ నాయక్, మేకల గణేష్,బానోత్ వీరా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## వేధింపులతో వివాహిత ఆత్మహత్య

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః**



నేరేడుచర్ల పట్టణంలోని విద్యా నగర్‌కి చెందిన వివాహిత తవ్వోజుఅనుష (28) ఈనెల 2వ తారీఖున తాను కిరాయికి ఉంటున్న ఇంట్లో చున్నీతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకోవడంతో వెంటనే ఆమెను మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ ఎ.రవీందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ పట్టణానికి చెందిన నరసింహ చారి కూతురైన అనూషకు వేములపల్లి కి చెందిన దాసోజు జితేందర్ తో ఆమెకు 9 సంవత్సరాల క్రితం వివాహం అయిందని,వారికి ఒక కూతురు యోగిసిద్ధి ఉందని తెలిపారు. సుమారు 7 సంవత్సరాల క్రితం ఆమె తన భర్తతో విడిపోయిగా 4 సంవత్సరాల క్రితం తన తండ్రి మరణించడంతో నేరేడుచర్ల లోని తన మేనమామ సొల్లేటి సోమాచారి ఇంటి వద్ద ఉంటుందన్నారు. ఏడాదిన్నరగా నేరేడుచర్ల లోని ఎస్ ఎస్ రెడీమేడ్ బట్టల షాపులో ఆమె పనిచేస్తున్న సమయంలో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నర్సయ్యగూడెంకు చెందిన నన్నే పంగు మధు పరిచయం అయ్యాడని, అతను గత కొద్ది రోజులుగా మృతురాలు వేరే అతనితో మాట్లాడుతున్నదని అనుమానిస్తూ ఆమెను వేధిస్తుండగా వేధింపులు తట్టుకోలేక ఉరి వేసుకుందని, మృతురాలు మేనమామ సొల్లేటి సోమాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చెప్పారు.

# పోటీ పరీక్షలలో విజయం సులువే

**హాలియా మేజర్ న్యూస్:**

అత్యున్నతస్తాయి అధికారినుండి అటెండర్ వరకు ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాలల నుండి పేదరికం నుంచి వచ్చినవారే అని హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్ వాడాల రాములు అన్నారు. మంగళకారం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్య , ఉద్యోగ పోటీ పరీక్షలపై అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఒకలక్ష్యాన్ని పెట్టుకుంటే వదలకుండా చివరివరకు పట్టువదలకుండా చదివితే విజయం సాధిస్తారని అన్నారు. క్రమశిక్షణతో సమయాన్ని వృదా చేయకుండా చదవాలన్నారు.గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు త్వరలో ఎంఆర్సీ ఆధ్వర్యంలో 'కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ సెల్' హాలియాలో ఏర్పాటు చేయనున్నమని,దీని ద్వారా అన్నీ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ మరియు మెటీరియల్ అందిస్తామని అన్నారు. విద్యార్థులు పుస్తక పఠన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ శిల్పా, ఘన్ శ్యామ్, హైమావతి, అధ్యాపకులు, ఆది రెడ్డి కుకుడాలా ఆంజనేయులు, నాగి రెడ్డి, నక్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం

**చిట్యాల, మేజర్ న్యూస్:**



చిట్యాల మున్సిపాలిటీ పరిధి లోని సంతోష్ నగర్ అంగన్వాడి రెండో సెంటర్ సమీపంలో ఉన్న లయోలా హై స్కూల్లో విద్యార్థులకు ఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆడపిల్లల్ని రక్షిద్దాం,ఆడపిల్లల్ని ఎదగనిద్దాం,ఆడపిల్లల్ని చదవనిద్దాం శీర్షిక పైన మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన పై మాట్లాడుతూ శిశు విక్రయాలపై పిల్లల పైన అత్యాచారాలపైన చట్టపరమైన దత్తత తీసుకోవాలని గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు వివరించారు. ఆడపిల్లలు సమాజంలో ఎవరిని నమ్మొద్దని ఇతరులు ఎవరైనా ఇబ్బందికి గురి చేస్తే వారి నుండి మనమే రక్షించుకోవాలని చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 10 98 ఫోన్ నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోయల స్కూల్ ప్రిన్సిపల్ సుందర్ రాజు, ఏసిడిపిఓ వెంకటమ్మ , జానకి, లక్ష్మి, ఉష సూపర్వైజర్ సునీత ,అంగన్వాడి టీచర్లు దాడి అరుణ , అపర్ణ జ్యోతి పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ అభ్యర్థి మందడపు శ్రీనివాసరావును గెలిపించాలి

**ఆలేరు,మేజర్ న్యూస్:**



ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) బలపరిచిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి మందడపు శ్రీనివాసరావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి కోరారు.ఆలేరు బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వనం రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ అభ్యర్థి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అడ్వకేట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని, న్యాయవాద రక్షణ చట్టం అమలు,ఇన్సూరెన్స్ మొత్తాన్ని ?15 లక్షలకు పెంచడంలో కీలక పాత్ర వహించానని తెలిపారు.అడ్వకేట్ సంక్షేమం కోసం పోరాటం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి కుమార్,జిల్లా కార్యదర్శి సీసీ శ్రీనివాస్,తుంగ హరికృష్ణ,పారునంది రవికుమార్,రావుల రవీందర్ రెడ్డి,సామల రమేష్,మహేష్,హనుమంతు,తోటకూరి రాజు,జి.సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి

**చిట్యాల,మేజర్ న్యూస్:**




రజక వృత్తిదారుల మీద ఇప్పటికీ సామాజిక దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య ఆవేదన వ్యక్తం చేశారు.చిట్యాల పట్టణ కేంద్రంలో సోమవారం నాడు జరిగిన రజక వృత్తిదారుల సంఘం మండల మహాసభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సమాజంలో దళితుల తర్వాత కుల వివక్షతకు గురౌతున్న సేవా కులాలలో రజక,నాయీ బ్రాహ్మణ వంటి వృత్తిదారులు ఉన్నారని చెప్పారు. దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నందున రజక వృత్తిదారులకు రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు.గ్రామాలలో ఇనాం, లావణ్య పట్టా,అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా భూమి మీద ఉన్న వారికి హక్కు పత్రాలు అందజేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షులు చెర్కు పెద్దులు మాటాడుతూ పెండింగ్లో ఉన్న మోడ్రన్ దోభీ ఘాట్ లకు తగిన నిధులు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు.ఐతరాజు యాదయ్య అధ్యక్షతన జరిగినకార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఆమనగంటి స్వామి,రుద్రారపు పెద్దులు, జిల్లా కమిటీ సభ్యులు ఆమనగంటి నరేష్, మండల నాయకులు అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు నర్సింహా,పాలమాకుల అర్జున్, గోలి మహేష్, మాజీ యం పి టి సి మెంబర్ ఎద్దులపురి క్రిష్ణ,దామనూరి కనకయ్య, ఐతరాజు మాధవి సైదులు,అమరోజు రాములు,బాతరాజు జంగయ్య పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



తడిసిన ప్రతి గింజను, ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని బూర్గు కృష్ణారెడ్డి రైతు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ని రైతు సంఘం నాయకులు తడిసి మొలికెత్తిన ధాన్యంను పరిశీలించారు.రైతులు పండించిన ప్రతి గింజలు సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చి విస్మరించారని అన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఆ వడ్లు సైతం వర్షానికి కొట్టుకొని వెళ్లి మొలకలుగా మాండం వల్ల రైతులకు అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తేమ విషయంలో అశ్రద్ధ చేయకుండా రైతులు పండించినటువంటి పంటను త్వరగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులి చిర్క అలివేలు జల్లెల పెంటయ్య, జక్కిడి రాంరెడ్డి, చీర్క సంజీవరెడ్డి, ఆకుల ధర్మయ్య, గోశిక కరుణాకర్, ఎండి రేష్మ, వెంకటేష్ ,సప్పిడి రాఘవరెడ్డి, జక్కిడి గోపాల్ రెడ్డి ,సుర్కంటి రాంరెడ్డి ,అలివేలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టీకాలతోనే గాలికుంట వ్యాధి నివారణ

**రాజపేట,మేజర్ న్యూస్:**



టీకాలతోనే గాలికుంట వ్యాధి నివారించవచ్చునుని, రాజపేట మండలం పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.చంద్రారెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రదమైన రాజపేటలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. చంద్రారెడ్డి మాట్లాడుతూ..పాడి రైతు సోదరులందరూ పాడిపశువులకు , దూడలకు గాలికుంటు టీకాలు తప్పకుండా ఇప్పించుకోవాలని .గాలికుంటు వ్యాధి వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరి డైరెక్టర్ భాస్కర్ గౌడ్, పశు వైద్య సహాయకులు కాకల్లా ఉదయకుమార్,పశు వైద్య సిబ్బంది కల్నే రవి,కే. సిద్దులు,తిప్పర్తి శ్రీకాంత్, అజయకుమార్ పాల్గొన్నారు.

## గడప గడప ప్రచారంలో బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ లో గడప గడప ప్రచారంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.రెహమత్ నగర్ , బంగారు మైసమ్మ ఆలయం వద్ద ఉన్న ఆరు బూత్ లల్లో నాయకులు, కార్యకర్తలతో కలసి పెద్ద ఎత్తున్న ప్రచారం నిర్వహించారు.ప్రతి ఓటరు ను కలసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాలను పథకాలను వివారిస్తు ఓటును అభ్యర్థిస్తున్నారు.స్థానిక మన అందరి బిడ్డ నవీన్ యాదవ్ చేయి గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి కి తోడుండాలని ఓటర్లను కలసి ఓటు అభ్యర్థిస్తున్నారు.

## నిరసన దీక్ష గోడపత్రిక ఆవిష్కరణ

**చిట్యాల, మేజర్ న్యూస్:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నవంబర్ 7న హైదరాబాదులోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ నిరసన దీక్ష ను విజయవంతం చేయాలని కోరుతూ చిట్యాల పట్టణ కేంద్రంలోని పెన్షనర్ల భవనంలో మంగళవారంమండల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఏళ్ల అనంతరెడ్డి గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తాటి చంద్రమౌళి కోశాధికారి బుద్ధ కృష్ణమూర్తి అసోసియేట్ అధ్యక్షులు వీరమల్ల లింగయ్య సభ్యులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## -షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని, పత్తిని కొనుగోలు చేయాలి సిపిఐ ( ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**



నార్కట్ పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం ,చెరువుగట్టు,గ్రామాలలో సిపిఎం బృందం మంగళవారం నాడు పర్యటించారు.ఇటీవల కురిసిన మెంతా తుఫాన్ మూలంగా నష్టపోయిన రైతుల యొక్క పంటను అంచనావేసి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని చరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని,పత్తిని కొనుగోలు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ మూలంగా జిల్లాలో వరి పంట పూర్తిగా దెబ్బతిని పోయి రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంట చేతికందేలోపే మొంథా తుఫాన్ వచ్చి రైతులను నిండా ముంచిందన్నారు. తుఫాను మూలంగా పత్తి రంగు మారడంతో సీసీఐ కేంద్రాలు కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వరి పంట నేలకొరిగి నీటిపాలైం దని అన్నారు.వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించిపంట నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి వరి పంటకు ఎకరానికి 40 వేల రూపాయలు ,పత్తికి 70వేల రూపాయల నష్టపరిహారం అందించాలని అన్నారు. ఇప్పటివరకు పంట నష్టపరిహారాన్ని ప్రకటించకపోవడం దుర్మార్గం అన్నారు. ఐకెపి పిఎసిఎస్ కేంద్రాల్లో ధాన్యాన్ని రోజుల తరబడి నిల్వచేసిన కొనుగోలు జాప్యం చేస్తున్నారని అన్నారు.ఐకెపి పిఎసిఎస్ కేంద్రాల్లో మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మహిళా సంఘం జిల్లా నాయకురాలు తుమ్మల పద్మ,మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు,దండు రవి,బుల్లెద్దు సైదులు, శాఖ కార్యదర్శిలు, దండు నాగరాజు, దండు శ్రీను, సహాయ కార్యదర్శులు అంతటి సత్యనారాయణ, మాడగోని సైదులు, దండు శంకరయ్య, దండు శంకర్,పాల్గొన్నారు.

# ఐద్వా మహాసభలు విజయవంతం చేయాలి

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**



గరిడేపల్లి మండలంలోని కీత వారి గూడెంలో అఖిలభారత మహిళా సంఘం ఆలిండియా 14వ మహాసభలు జనవరి 25వ తారీకు 28న హైదరాబాదులో జరుగు మహాసభలకు అధ్యక్ష కార్యదర్శులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐద్వా మహిళల సమాన హక్కులకు, ఆస్తి హక్కు చట్టం, పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధకచట్టం,స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్ల కొరకుఐద్వా మహత్తరమైన పోరాటాలు చేసి సాధించుకుందని ఇంకోవైపు మహిళలపై పెరుగుతున్న హింస నిరుద్యోగం అభద్రత నిరుద్యోగం, తగ్గుతున్న స్త్రీ పురుష నిష్పత్తి, విద్యా, వైద్యం ప్రజలందరికీ అందుబాటులో లేదు. పెరుగుతున్న ధరలు, మహిళలను సమస్యల సుడిగుండంలోకి నెట్టేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలే ఈ పరిస్థితి కారణమని కేంద్రంలో ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలు ,మైనార్టీలు, దళితులు ,అట్టడుగు వర్గాలకు భద్రత కరువైంది. మేదోవికాసాన్ని, ప్రజాస్వామ్యాన్ని ,మనువాదం సహించలేకపోతున్నది. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల భాగంలో మహిళలకు ఇస్తామన్న 2500 పథకం జాడే లేదు. అలాగే పింఛన్ పథకాన్ని కూడా అమలు చేయడం లేదు.గ్యాస్ సబ్సిడీ కూడా మహిళల ఖాతాల్లో జమ కావడం లేదన్నారు. .మహిళల హక్కులే మానవ హక్కులు అని రానున్న కాలంలో సంఘటిత పోరాటాలే మార్గం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాళ్ళు సుందరి రమాదేవి, యానాల సుశీల, మహిళా నాయకురాలు భూతం సరిత, ఆవుల సరోజన, ఆవుల సైదమ్మ, పెండెం నాగజ్యోతి, ఆవుల నాగమణి, పెండం నవ్య, పిండం అనిత పాల్గొన్నారు.

# భారతీయుల్లో ఐక్యతను పెంచిన వివేకానందుడు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**




యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యం లో జిల్లా యువజనోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ భాస్కర్ రావు జిల్లా యువజన, క్రీడల అధికారి ధనంజనేయులు హెరిటేజ్ అరఖేయాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి సినిమా డాన్స్ కోరియో గ్రాఫర్ కపిల్ మాస్టర్, డాన్స్ మాస్టర్లు రమేష్ రాజ్,శ్రీనివాస్ గణేష్ విద్యార్థిని విద్యార్థులు, యువకులు మరియు కార్యాదలయ సిబ్బంది పాల్గొన్నరు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కల్లెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ భారత దేశములో హిందూ మతం కీలక సంస్కరణలు, మార్పులకు వివేకానంద శ్రీకారం చుట్టారు. భారతీయుల్లో ఐక్యతను పెంచారు. జాతీయ భావాన్ని తట్టి లేపారు. ఆయన భోదనలు, సందేశాలు అప్పట్లో యువతను సన్మార్గంలో నడిపించాయి.అందుకే ఆయన యూత్ ఐకాన్ అయ్యారు. యువతను ఆయన మార్గంలో నడవలని కోరారు హెరిటేజ్ అరఖేయాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ యువత స్వామి వివేకా నంద ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకొని పోవాలని కోరినారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు జిల్లాస్థాయి వ్యాస రచన పోటీ పోస్టర్ మేకింగ్ ఉపన్యాసం పోటీ కవిత్వం పోటీ జానపద నృత్యము ,జానపద గేయాలు పోటీలు నిర్వహించారు పోటీల్లో పాల్గొని గెలుపొందిన విధ్యార్ధి విధ్యర్డులను కళ్ళకారులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

# అమరుల ఆశయాలను కొనసాగిద్దాం

**మోటకొండూర్, మేజర్ న్యూస్:**



యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండలంలోని మేడికుంటపల్లి గ్రామంలో సీపీఐ(ఎంఎల్) ఎన్‌డిఆర్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ జి.స్వామి అధ్యక్షతన జరిగింది. పార్టీ సబ్‌డివిజన్ కార్యదర్శి కొత్తపేట చంద్రయ్య జెండా ఆవిష్కరించి,అమరులకు రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఐల రాములు మాట్లాడుతూ పేదల కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య, పంగ వరలక్ష్మి, పంగ రవి, జన్నె మల్లేష్, కే.విజయ, జి.అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాల కుటుంబానికి పరామర్శ

**కనగల్ మేజర్ న్యూస్:**



మండలంలోని కాశి వారి గూడెం చెందిన రజియా బేగం మంగళవారం మృతి చెందారు. మృతురాలు కుటుంబాన్ని మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మంగళవారం సందర్శించి పూలమాల వలేసి నివాళులర్పించారు. మంత్రి వెంట జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి , టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అయితే గోని యాదయ్య గౌడ్ , మాజీ వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్ రావు, పిఎసిఎస్ చైర్మన్లు సహదేవ రెడ్డి, తోటి శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కడారి కృష్ణయ్య, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ చింతల యాదగిరి, సీనియర్ నాయకులు బోయపల్లి జానయ్య , ఔరేసి శ్రీనివాస్, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రమాత వెంకట్ రెడ్డి, శ్రీశైలం ఉన్నారు.

# సాయి మందిరంలో అఖండ సాయి నామ సంకీర్తన ప్రారంభం

**నడిగూడెం మేజర్ న్యూస్ :**



నడిగూడెం శిరిడి సాయిబాబా మందిరం 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అఖండ సాయి నామ సంకీర్తన 24 గంటల పాటు సాయి సంకీర్తన కార్యక్రమం కొనసాగుతుంది. బుధవారం ఉదయం 7 గంటల వరకు మందిర ప్రాంగణం సాయి నామస్మరణతో భక్తులతో ప్రత్యేక సాయి సత్సంగం కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా ఏకాహం కార్యక్రమ నిర్వహణ కోసం దాతృత్వం చాటుకున్న సారెడ్డి వీరారెడ్డి ,స్వేచ్ఛ దంపతులను కమిటీసభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎం.వి.రమణారావు మహేష్ మందిర పూజారి రాజశేఖర్ శర్మ బాలాజీ నాయక్ డి శ్రీనివాసరావు అప్పారావు వందనపు సూర్యప్రకాశరావు చిల్లంచర్ల సత్యనారాయణ కృష్ణయ్య విజయ రామారావు విజయ ఉషారాణి భక్తులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**

నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో పశువుల గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం మండల పశువైద్యాధికారి డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ డి.శ్రీనివాస్ రావు మంగళవారం ఆకస్మికతనిఖీ చేశారు.టీకా కార్యక్రమం నిర్వహణ విధానాన్ని,పశువుల నమోదు ప్రక్రియను,టీకా సరఫరా, రికార్డునిర్వహణ వంటిఅంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య అధికారి మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతు ఆర్థికాభివృద్ధికి మూలమని, ప్రతి గ్రామంలోనూ ఈ టీకా కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర భుజంగరావు,గోపాలమిత్ర సాయి కృష్ణ, పెంచికల్ దిన్న గ్రామం



నుండి వెటర్నరీ సిబ్బంది స్వప్న, ఇస్మాయిల్ వంశీ కృష్ణ పాల్గొన్నారు.

# అర్హులైన వారికి స్థలాలు కేటాయించి ఇండ్ల నిర్మాణం చేపడతాం

## ఆర్డీవో కృష్ణారెడ్డి

**మోత్కూర్, మేజర్ న్యూస్:**

ఇందిరమ్మ ఇండ్లకు అర్హులై ఉండి ఇల్లు కట్టుకోవడానికి స్థలం లేని వారికి రెండవ దశలో (ఫేస్ టు) స్థలాలు కేటాయించి ఇండ్ల నిర్మాణం చేపడుతామని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని కాశవారిగూడెంలో ప్రభుత్వ భూమిలో ఆక్రమించుకొని నిర్మించిన ఇంటిని మున్సిపల్అధికారులు కూల్చిన స్థలాన్ని పరిశీలించారు. కాశవారిగూడెం ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తహశిల్దార్ కార్యాలయంలో ఆర్డీవోకు వినతి పత్రం అందచేశారు. తమ కాలనీలో చాలావరకు ఇండ్ల స్థలాలు లేవని, కనీసం ఉండటానికి నివాసాలు కూడా లేవని విన్నవించుకున్నారు. అనంతరం ఆర్డీవో కృష్ణారెడ్డి వారితో మాట్లాడారు. ఫేస్ వన్ లో ఇందిరమ్మ ఇండ్లకు అర్హులై ఉండి కట్టుకోవడానికి అనువుగా ఇళ్ల స్థలాలు ఉన్నవారు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకుంటే వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసతున్నామని అన్నారు. ఫేస్ టు లో ఇందిరమ్మ ఇండ్లకు అర్హులై ఉండి ఇంటి స్థలాలు లేనివారికి ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యేలు కలెక్టర్లతో కలిసి ప్రభుత్వానికి నివేదికలను పంపారని వాటి పై ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న





మరుక్షణం ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్ల నిర్మాణానికి దరఖాస్తులు తీసుకోవడం, ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సాధ్యమైనంత వరకు సమస్యను కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు. స్మశాన వాటిక విషయం కూడా కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ సందర్శించారు.

## ధాన్యాన్ని పరిశీలించిన ఆర్డీవో

**మోత్కూర్,మేజర్ న్యూస్:**



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం భువనగిరి ఆర్డీవో ఎం కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాలవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యంతో తేమశాతంరాక రైతులు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి దృష్ట్యా, ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తక్షణమే తూకాలు వేసి మిల్లులకు తరలించాలని సింగిల్ విండో సీఈవో వరలక్ష్మిని ఆదేశించారు. ఆయన వెంట తహాశీల్దార్ పి.జ్యోతి,ఆర్.ఐ. సుమన్,ఏవో కీర్తి, మార్కెట్ శ్రీకాంత్ చారి ఉన్నారు.

## ప్రజలు పోలీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:**

నాగారం సర్కిల్ పరిధిలో గల అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి స్టేషన్ల పరిధిలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ నాగారం సర్కిల్ పోలీస్ సిబ్బంది అనుక్షణం విధులు నిర్వహిస్తున్నారని నిత్యం తనిఖీలు, పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని నాగారం సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగేశ్వర రావు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజల భద్రత రక్షణలో రాత్రి, పగలు, ఎండ, వానలో, క్లిష్ట సమయాల్లో పని చేస్తున్నామని తెలిపారు. కుటుంబాలను వదిలి ప్రాణాలులెక్కచేయక ప్రజల రక్షణలో అనుక్షణంపోలీసులు పనిచేస్తున్నారని చెప్పారు. అనారోగ్యంగా ఉన్నప్పటికీభార్యాపిల్లలకు దూరంగాఉండి బారివర్ష సూచన నేపద్యంలో గత కొద్దిరోజులుగా రాత్రి, పగలు అర్వపల్లి మండల పరిధిలో ప్రజల భద్రతలో విధులు నిర్వర్తించి అలసిపోయి కొద్దిపాటి విరామం తీసుకునే సమయంలో దురుద్దేశ్య పూర్వకంగా అర్వపల్లి పోలీసు స్టేషన్ గేట్ల నుండే వీడియో చిత్రీకరించుకుంటూ వచ్చి కొద్దిపాటి విశ్రాంతి తీసుకుంటున్న ఎస్ ఐ ని ఉద్దేశ్యపూర్వకంగా వీడియో తీసి ఎస్ ఐ అత్మాబిమానం దెబ్బతినేలా, పోలీసు శాఖను అగౌరపరుస్తూ సోషల్ మీడియాలో చెడుగా ప్రచారం చేశారన్నారు. ఇది సరికాదు అని సిఐ తెలిపారు.వీడియో చిత్రీకరించిన వారిపై సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై ప్రోత్సహించిన వారిపై అర్వపల్లి స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలి

## చింతల వెంకటేశ్వర్ రెడ్డి

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం భాగంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి మంగళవారం బోరబండ డివిజన్ లోని స్వరాజ్ నగర్,బంజారానగర్ పలు బూత్ ల లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాలో చేసిన వాగ్దానాలతో పాటు ఎన్నికల్లో హామీ ఇవ్వని ఎన్నో పనులను, పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికై కృషిచేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు

## గడప గడప ప్రచారంలో బీర్ల అయిలయ్య

**తుర్కపల్లి, మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్‌లో గడప గడప ప్రచారంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.రెహమత్ నగర్ , బంగారు మైసమ్మ ఆలయం వద్ద ఉన్న ఆరు బూత్ లల్లో నాయకులు, కార్యకర్తలతో కలసి పెద్ద ఎత్తున్న ప్రచారం నిర్వహించారు.ప్రతి ఓటరు ను కలసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాలను పథకాలను వివారిస్తు ఓటును అభ్యర్థిస్తున్నారు.స్థానిక మన అందరి బిడ్డ నవీన్ యాదవ్ చేయి గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి కి తోడుండాలని ఓటర్లను కలసి ఓటు అభ్యర్థిస్తున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని నిల్వ ఉంచకుండా కొనుగోలు చేయాలి

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు మంగళవారం ఆయన ఆలేరు మండల కేంద్రంలో ఎఫ్ పిఓ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని ఉదయం సాయంత్రం తేమశాతం చూసి వచ్చిన వెంటనే కాంటవేసి కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు ప్రభుత్వం తరఫునుండి టార్ పాలిన్ ఇవ్వడం జరిగిందని వర్ష సూచన ఉన్నందున ధాన్యం తడవకుండా టార్పాలిన్ ను అందుబాటులో ఉంచుకొని కప్పుకోవాలని సూచించారు రైతులు ధాన్యం విషయంలో జాగ్రత్త వహించాలని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు ఆలేరు లోని తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను నిర్దిష్ట గడువులోపు పూర్తిచేయాలని వీరారెడ్డి ఆదేశించారు ప్రతి పోలింగ్ స్టేషన్ వారిగా ఈ ప్రక్రియను బిఎల్వోలు పూర్తిచేసేలా బిఎల్ఓ సూపర్వైజర్లు ఏఈ ఆర్వోలు స్వీయ పర్యవేక్షణ చేయాలన్నారు అదనపు కలెక్టర్ వెంట సాత్విక్ నాయక్ సంబంధిత అధికారులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించుకొనుటకే ప్రజా బాట

**కనగల్, మేజర్ న్యూస్:**



విద్యుత్ సమస్యలను వినియోగదారులు పరిష్కరించుకొనుటకు ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ అధికారి ఆర్ఎన్ జె కుమార్ తెలిపారు. టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ఆదేశాల ప్రకారం కనగల్ మండలం పరిధిలోని జి చిన్నారం, ఎడవెల్లి గ్రామాల పరిధిలో మంగళవారం ప్రజా బాట కార్యక్రమాన్ని విద్యుత్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఈ కుమార్ మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులు, విద్యుత్ సమస్యలు ఎలాంటి ఉన్న నేరుగా లబ్ధిచారులతో మాట్లాడటానికి ఈ కార్యక్రమం ఎంతో అనుకూలమన్నారు. డిటిఆర్ ల వద్ద మెయింటెనెన్స్ చేయడం జరిగింది. కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్లు పాండు, మట్టయ్య, లైన్మెన్లు నగేష్, అసిస్టెంట్ లైన్మెన్ నాగేష్, జూనియర్ లైన్మెన్ లు జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**రాజపేట,మేజర్ న్యూస్:**



మండలంలోని పాముకుంట కురుమ సంఘం సభ్యులు మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని, బీరప్ప దేవాలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా చెట్కూరి వెంకటయ్య,ఉపాధ్యక్షుడిగా గుంటి అశోక్,ప్రధాన కార్యదర్శిగా గుంటి శ్రీరాములు,సహాయ కార్యదర్శిగా గుంటి సహదేవ్,కోశాధికారిగా ఒగ్గు అనిల్, కార్యవర్గ సభ్యులుగా చెట్కూరి అయోధ్య, కాకళ్ళ నవీన్ ఎన్నికయ్యారు.

## సత్యనారాయణకు ఘన నివాళులు

**చింతపల్లి, మేజర్ న్యూస్:**



మాజీ మంత్రివర్యులుసిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు. హరీష్ రావు తండ్రి. తన్నీరు. సత్య నారాయణ రావు ఇటీవల మృతిచెందిన విషయన్ని తెలుసు కొని దేవరకొండ నియోజకవర్గానికి చెందిన, బిఆర్ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ .భిల్యా నాయక్ హైదరాబాద్ కొకపేట లోని వారినివాసంలో కలిసి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి సానుభూతిని తెలిపారు.

# కరుడు గట్టిన అంతరాష్ట్ర దొంగను పట్టించిన సీసీటీవీ కెమెరా

## డి.ఎస్.పి కొలను శివరాం రెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

వన్ టౌన్ పరిధిలో వారం క్రితం జరిగిన మూడు వేరు వేరు కేసులలో సిసిఎస్ టీమ్, వన్ టౌన్ సిబ్బంది కలిసి అంతరాష్ట్ర దొంగ రుద్రాక్ష శ్రీను ను పట్టుకొని రిమైండ్ కి పంపినట్లు డి.ఎస్.పి కొలను శివరాం రెడ్డి తెలిపారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడారు. నిందితుడి నుండి రూ. 12లక్షల విలువ గల 6 తులాల బంగారం, 35 తులాల వెండి, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈనెల 25న శాంతి నగర్ లో నివాసం ఉండే జేరిపోతుల రవి ఇంటి తాళం పగలగొట్టి, బీరువా ఓపెన్ చేసి దానిలో ఉన్న బంగారు,వెండి ఆభరణాలు కొంత నగదును తీసుకెళ్లినట్లు తెలిపారు. సీసీటీవీ కెమెరాను పరిశీలించగా, గతంలో పలు దొంగతనాలు చేసిన కరుడు గట్టిన అంతరాష్ట్ర దొంగ నేరస్తుడు అయిన రుద్రాక్షి శ్రీను మంగళవారం ఉదయం మునుగోడు రోడ్ లో వెహికల్ చెకింగ్ చేస్తుండగా, అనుమానాస్పదంగా బైక్ పై పారిపోతుండగా సిసిఎస్ టీమ్, వన్ టౌన్ పోలీసులు పట్టుబడి చేసి విచారించగా తాను గతంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లోని పలు పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 40 వరకు దొంగతనాలు చేసి ఇటీవల తిరుపతి జైలుకు వెళ్లి వచ్చారని తెలిపారు. అయినా తన ప్రవృత్తి మార్చుకోకుండా తిరిగి పదిహేను రోజుల క్రితం బయటకు వచ్చి తిరిగి దొంగతనాలు చేయడం ప్రారంభిం చాని నిందితుడి నుండి సొత్తు, బైక్ ను చూపించగా వాటిని స్వాధీనం



చేసుకుని నేరస్తుడు అయిన రుద్రాక్షి శ్రీను ను జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం రిమాండ్ కి పంపుతున్నట్లు చెప్పారు. ఇట్టి కేసులను సీసీ కెమెరాల ఆధారంగా ఫింగర్ ప్రింట్స్ సేకరణ ఆధారంగా కేవలం వారం రోజుల్లోనే కరుడ గట్టిన అంతరాష్ట్ర దొంగను పట్టుబడి చేసి చాకచక్యంగా కేసులలో ప్రతిభ కనబరిచిన నల్గొండ డి.ఎస్.పి కె శివరాం రెడ్డిని, సిసిఎస్ ఇన్స్పెక్టర్లు జితేందర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, ఎస్సై విజయ్ హెడ్ కానిస్టేబుల్ విష్ణు, వన్టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు సైదులు, గోపాలరావు, వెంకట నారాయణ, షకీల్, రబ్బాని, ఫింగర్ ప్రింట్స్ ఎస్ఐ శివలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అభినందించారు.

# భారీ వర్షం వచ్చిన ఇబ్బందులు కలగకుండా ప్రణాళికతో ముందుకు వెళ్తాం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**

కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో చౌటుప్పల్ ఊర చెరువు అలుగు నీరు ఎడమవైపు ఉన్న బస్టాండ్,హ్యాండ్లూమ్ మార్కెట్, గృహ నివాసాలు, చిన్నకొండూరూ రోడ్డు, గాంధీ పార్క్ వ్యాపార సముదాయలు ముంపునకు గురి కాకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టాలని స్థానిక ఆర్డివో వేల్మ శేఖర్ రెడ్డి కి, పుర కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి,నీటిపారుదల శాఖ అధికారులకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశించారు.మంగళవారం పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలను అధికారులతో స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధిక వర్షాలతో చెరువులన్నీ నిండుకుండలా మారి పడ్డ చినుకు పడ్డట్లే వరద రూపంలో కిందికి వస్తుందని అన్నారు. చెరువులు నిండిన తర్వాత వచ్చే వరదతో గతంలో చౌటుప్పల్ పట్టణ ఎడమ వైపు ఉన్న ప్రాంతమంతా వారం రోజుల పాటు ఉందని గుర్తు చేశారు. ఈ వరద ముప్పును ముందే ఊహించి వరదరాకుండా మళ్లింపు చర్యలు చేపట్టామని అన్నారు. జాతీయ రహదారి అథారిటీ సర్వీస్ రోడ్డు పక్కన డ్రై నిర్మించడం వల్ల కాలనీలో పడిన భారీ వర్షాల నీరు కిందికి రాకుండా డ్రైన్ అడ్డంకిగా మారిందని అన్నారు. ఈ నేపథ్యంలో సర్వీస్ రోడ్డుపై వరద నీరు చేరిందని తెలిపారు. వరద నీరు డ్రైనేజీ నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశిం చారు.జాతీయ రహదారి అథారిటీ కేవలం రోడ్డు పైన పడిన వర్షపు నీరు వెళ్లడానికి సరిపడా మాత్రమే సైడ్ ట్రైను ఏర్పాటు చేసిందని అన్నారు. భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చినా కూడా ఎటువంటి వరద ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రాణాలతో ముందుకు వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ పుర చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ కమిటీల అధ్యక్షులు బోయ దేవేందర్,సుర్వి నరసింహ గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, పాక చిరంజీవి యాదవ్, బొబ్బిళ్ళ మురళి, బత్తుల విప్లవ కుమార్, వీరమల్ల సత్తయ్య, ఏసు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మద్యం షాపులు జనా వాసాల నుండి తీసివేయాలి

**వలిగొండ, మేజర్ న్యూస్:**

మండల కేంద్రాలలో గ్రామాలలో జన ఆవాసాలకు కిలోమీటర్ దూరంలో మద్యం షాపులు ఏర్పాటు చేయాలి అవినీతి నిర్మూలన ఐక్య వేదిక వ్యవస్థాపకులు బండారు నరసింహారెడ్డి ప్రజలు నివాసము ఉండే ప్రాంతాలకు దూరంగా కనీసం ఒక కిలోమీటర్లు దూరంలో మద్యం షాపులు ఏర్పాటు చేయాలి మద్యం తాగిన తర్వాత మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించే అవకాశం ఉంది చిన్నపిల్లలపై మద్యం ప్రభావం చూపే అవకాశం ఉంది యాక్సిడెంట్ జరిగే ప్రమాదం ఉంది చుట్టుపక్కల ఉండే కుటుంబాలకు అసౌకర్యంగా ఉంటుంది. అందుకని గ్రామానికి కనీసం కిలోమీటర్ దూరంలో మద్యం షాపులు ఏర్పాటు చేయాలి అదే సందర్భంలో బెల్టు షాపులను పూర్తిగా నిషేధించాలి బెల్టు షాపుల వల్ల చాలా ప్రమాదం పొంచి ఉంది ఉదయం 6 గంటలకే బెల్టు షాపులలో తాగి భార్యా పిల్లలతో గొడవపడి ప్రాణాలు తీస్తున్నారు ఇతరులను హత్యలు కూడా చేస్తున్నారు తాగిన మైకంలో దొంగతనాలు చేస్తున్నారు దోపిడీలు చేస్తున్నారు కుటుంబాలు చిన్నాభిన్నం అయిపోతున్నాయి ఎమ్మెల్యేలు,ప్రభుత్వం అధికారులు, వెంటనే సరియైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు



# పోచంపల్లికి అదనపు బస్సులను నడపాలి

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



ప్రపంచ పర్యాటక కేంద్రమైన భూదాన్ పోచంపల్లికి ఆర్టీసీ బస్సులు సరిగా లేక ప్రయాణికులు అవస్థలు పడుతుండడంతో మంగళవారము పలువురు నాయకులు పోచంపల్లికి అదనపు బస్సులను నడపాలని దిల్?సుఖ్?నగర్ డిపో మేనేజర్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఉదయం వేళ సాయంత్రం, రాత్రి వేళ బస్సులు లేక ప్రయాణికులు ఇక్కట్లు తప్పడం లేదని వారు తెలిపారు .దీంతో డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి పరిష్కారం దిశగా కృషి చేస్తాని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి స్థానిక నాయకులు బిజిలి కుమార్,సీత కృష్ణ,భారత గిరివాసు పాల్గొన్నారు.

# అపూర్వ బదిరుల పాఠశాలను సందర్శించిన డిఈడీ విద్యార్థులు

**విశ్వంభర, సూర్యాపేట రూరల్ :**



మండలపరిధిలోని కాసరబాధ రోడ్ లోనీ అపూర్వబధిరుల పాఠశాలను స్కూల్ ఎక్స్పిరియన్స్ ప్రోగ్రాంలో భాగంగా పట్టణానికి చెందిన రాకేష్ డిఈడీ కళాశాల విద్యార్థులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల లోని బదిరుల విద్యార్థులతో కలిసి విద్యా బోధన, తరగతి గదుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం, విద్యార్థులమానసిక స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బధిర విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మదనాచారి, రాకేష్ డిఈడీ కళాశాల విద్యార్థులు నవీన్, అనూష, భువన సాయి, శ్రావణి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన యాదగిరిగుట్ట విద్యార్థులు

**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్.**



టీ షర్ట్ నెట్వర్క్ అండ్ తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదగిరి పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం అన్యువల్ స్టూడెంట్ కాంపిటీషన్ 2005 మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో యాదగిరిగుట్ట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థునులు ప్రతిభ చాటారు.ఉపన్యాస , (బాల వక్త) పోటీల్లో 9వ తరగతి విద్యార్థిని ఏలూరు యామిని మొదటి బహుమతి అందుకుంది. అలాగే క్విజ్ పోటీల్లోనూ యామిని, తన గ్రూపు సభ్యులు బి. అక్షర , ఏ.సిరి వల్లి డి. అక్షియ కలసి మొదటి బహుమతి అందుకుంది. వ్యాసరచన పోటీల్లో బి. అక్షర ద్వితీయ బహు మతి అందుకుంది. విద్యార్థులు ఇలా బహుమతులు సాధించిన పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ ఎం శారద ఉపాధ్యాయులు సబేరా, సంగీత, నిర్మల, నాగలక్ష్మి, శైలజ, బిబీ, బాల భవాని.. శ్రీనివాస్ .పాల్గొన్నారు.

# బీసీలే రాజ్యాధికారానికి బలం: తీన్మార్ మల్లన్న

**నల్గొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:**
నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఆర్ గార్డెన్లో బీసీ జేపీసీ, ఇంటెలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఓపెన్ టాక్ విత్ మల్లన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కన్వీనర్ వట్టే జానయ్య నేతృత్వంలో ఈ కార్యక్రమం కొనసాగింది.ఉమ్మడి జిల్లాల ఇంటెలెక్చువల్ ఫోరం సభ్యులు, మేధావులు,విద్యార్థి నాయకులు,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తీన్మార్ మల్లన్నకు నేరుగా ప్రశ్నలు అడగగా,మల్లన్న అన్ని ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు.

**బీసీలే రాజ్యాధికారానికి బలం..**
తెలంగాణరాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకఅధ్యక్షుడు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బీసీల ఏకతతోనే తెలంగాణలో కొత్త రాజకీయ దిశ ఏర్పడుతుంది. టిఆర్పి పార్టీ వ్యక్తుల కోసం కాదు, మహనీయుల ఆశయాల సాధన కోసం పుట్టిందన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం 20శాతం బడ్జెట్ కేటాయిస్తామని, ప్రభుత్వ పాఠశాలల స్థితిని పూర్తిగా మార్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నా మని తెలిపారు.పేదల పిల్లల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంది.కానీ ప్రస్తుత ప్రభుత్వం వాటిపై శ్రద్ధ చూపడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**విద్య,వైద్యం ప్రభుత్వ హస్తాల్లోనే 40 శాతం బడ్జెట్ హామీ..**
టిఆర్పి ప్రభుత్వం వస్తే విద్యా, వైద్య రంగాలపై 40 శాతంబడ్జెట్ కేటాయిసామన్నారు.నారాయణ,శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చేశాయి.టిఆర్పి ప్రభుత్వం ఈ రంగాలను పూర్తిగా ప్రభుత్వ పర్యవేక్షణలోకి తీసుకువస్తుందన్నారు.తెలంగాణ చరిత్ర,సాయుధ పోరాట గాథలను పాఠ్యాంశాల్లో తప్పనిసరిగా చేర్చుతామని,6,7, 8,10వ తరగతుల్లో తెలంగాణ పోరాట చరిత్ర బోధన ప్రత్యేకంగా ఉంటుందని వెల్లడించారు.

**జనాభా నిష్పత్తి మేరకు టికెట్లు బీసీ సబ్‌ప్లాన్ రూపకల్పన..**
టిఆర్పి ప్రభుత్వం వస్తే జనాభా దామాషా ప్రకారం టికెట్ ఇస్తాము. బీసీలకు 42శాతం రిజర్వేషన్ చట్టసభల్లో,ఉద్యోగాల్లో తప్పని సరి చేస్తాం.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అంశాన్ని నిర్లక్ష్యం చేసిందని,జానారెడ్డి వంటి



అగ్రవర్ణ నాయకులు బీసీ రాజ్యాధికారానికి అడ్డుపడుతున్నారని విమర్శించారు. ప్రతి ఏడాది బీసీల అభివృద్ధికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించి,ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌ల మాదిరిగా బీసీ సబ్‌ప్లాన్ రూపొందిస్తామని తెలిపారు.

**మహనీయుల ఆశయాల దిశగా టిఆర్పి అడుగులు..**
మా పార్టీ జెండాపై మహనీయుల ఫోటోలు ఉండవు,మా గుండెల్లో ఉంటాయి. అంబేద్కర్,పూలే, పీరాల ఆశయాల దిశగా టిఆర్పి పార్టీ నడుస్తుంది.ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు జూమ్ మీటింగ్ ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం, ఆర్థిక స్వేచ్ఛలపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు.కుటుంబ పాలనకు తావు లేకుండా, ఇద్దరికి పైగా పిల్లలున్న వారికి టికెట్లు ఇవ్వబోమని తెలిపారు. బీసీల సొమ్ము అగ్రవర్ణం ఖర్చు చేస్తున్నారు.ఈసారి బీసీలు ఏకమయ్యారు. మార్పు తప్పదు.ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ ఉమ్మడి నల్లగొండ అధ్యక్షుడు వట్టే జానయ్య,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్,చక్రహరి రామరాజు, దుదుకు లక్ష్మీనారాయణ,గుంటోజు వెంకట చారి,నేలపట్ల సత్యనారాయణ, వంటెపాక యాదగిరి,సోమ మల్లయ్య, సిహెచ్.మల్లికార్జున,నజీర్ ఉద్దీన్,ఎండి మసియుద్దీన్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారికి తోమాల సేవ

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో అలంకార ప్రియుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు వేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో స్వామివారికి తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తుంగతుర్తి, మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రమును ఏ పి ఎం అశోక్ కుమార్ మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యమును అమ్మ వద్దని కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు విక్రయించాలని సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకువచ్చే కనీసం మద్దతు ధరను పొందాలని అన్నారు. సన్న రకం ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల అదనపు బోనస్ ఇస్తారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, దొనకొండ రమేష్, తదితర కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**వలిగొండ, మేజర్ న్యూస్:**



మండలం వెంకటాపురం శ్రీ మత్స్యగిరిలక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి మంగళవారంకూడా పలు ధార్మిక కార్యక్రమాలు జరిగాయి ఉదయం 8 గంటల నుండి ద్వారా తోరణ ధ్వజ కుంభ ఆరాధన మూర్తి కుంభారాధన చతుస్థానార్చన నిత్య హోమాలు తదుపరి ఉదయం 11 గంటలకు శ్రీ సుదర్శన నారసింహ ఇష్టి పూర్ణాహుతి బలిహరణ నివేదన తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు జరిగాయి గత ఐదు రోజులుగా స్వామివారి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి స్వామివారి ధార్మిక కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు మంగళవారం జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి దేవస్థాన ఘాటు రోడ్డు నిర్మాణదాత గార్లపాటి పుష్పలత సురేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి కార్యనిర్వహణాధికారి సలవద్రి మోహన్ బాబు గ్రామపంచాయతీ కార్యదర్శులు సురేష్‌రెడ్డి సైదులు నరేందర్ ఆలయ అర్చకుల భక్తులు పాల్గొన్నారు.

## కాలుజారి చెరువులో పడి వ్యక్తి మృతి

**చౌటుప్పల్, సూర్య మేజర్ న్యూస్:**
చెరువు చూద్దాం అని వెళ్ళి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన తంగడపల్లిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం లారీ డ్రైవర్ చామకూర రాజయ్య (51 ) తన బావ అంజయ్యతో కలిసి మంగళవారం మధ్యాహ్నం 03 గంటల సమయంలో తంగడపల్లి చెరువు నిండినందున చూడడానికి వెళ్ళారు. కట్ట పై నడుస్తూ ప్రమాదవశాత్తు రాజయ్య కాలుజారి చెరువులో పడిపోగా అంతలోనే అంజయ్య రక్షించడానికి ప్రయత్నించగా అప్పటికే నీటిలో మునిగిపోయాడు. వెంటనే ముగ్గురు వ్యక్తులు చెరువు దూకి ఒడ్డుకు తీసుకొని రాగా అప్పటికే అతడు చనిపోయాడు. మృతుని భార్య చామకూర లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ప్రారంభించారు

## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

**బీబీనగర్,మేజర్,న్యూస్:**
అప్పుల బాధతో ఓ యువకుడు బీబీనగర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారంహైదరాబాదులోని బల్కంపేటకు చెందిన బైరి జగన్ గౌడ్(36) గత కొద్ది రోజులుగా వ్యాపారములో నష్టాలు వచ్చి చేసిన అప్పులు తీర్చలేక జీవితం పై విరక్తి చెంది ఆదివారం రాత్రి సమయములో బీబీనగర్ చెరువు లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.మంగళవారం ఉదయం జగన్ మృతదేహం చెరువులో తేలగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే పోలీసులు చెరువు వద్దకు చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య బైరి పూర్ణిమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## భావితరాల భవిష్యత్తు విద్యార్థులదే

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**



పట్టణ కేంద్రంలోని స్థానిక వివిఆర్ వివాహ వేదికల మందిరంలో 69వ పాఠశాల క్రీడా సమైక్య ఆధ్వర్యంలో త్రినిటీ విద్యాసంస్థల సౌజన్యంతో రాష్ట్రస్థాయి మల్లఖంబ్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరైజ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో పోటీలలో పాల్గొనే 7 ఉమ్మడి జిల్లాల క్రీడాకారుల వందన సమర్పణ స్వీకరణ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భావితరాల భవిష్యత్తు విద్యార్థులది వారికి ఎంత చేసిన తక్కువేనని అన్నారు. చదువులోనే కాదు క్రీడల్లో రాణించినప్పుడే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారుమల్లఖంబ్ క్రీడను ప్రోత్సహిస్తున్న త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్, ప్రిన్సిపల్ కేవీబీ కృష్ణారావు, డాక్టర్ ఉజ్జిని మంజుల ను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ,మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల విద్యాధికారి గురువారావు, జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ దశరథ రెడ్డి, మాజీ పుర చైర్మన్ వెన్ రెడ్డి రాజు,ఎస్జీఎఫ్ మండల కార్యదర్శి లింగయ్య వివిధ జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు పూర్తిగా ధ్వంసం ప్రయాణికుల ఇబ్బందులు

**తుంగతుర్తి మేజర్ న్యూస్**




తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రం నుంచి సూర్యపేటకు వెళ్ళే ప్రధాన రహదారి కల్వర్టు పూర్తిగా ధ్వంసం అయ్యి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు అని,వెంటనే ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు . ఈ సందర్భంగా అతడు మాటాడుతూ ఇద్దరు శాసన సభ్యులు శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఈ రహదారి నిర్మాణం జరగక పోవడం బాధాకరమన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యానికి గురి అవుతుంది అని అన్నారు. ఈ రహదారి నిర్మాణం కొరకు 6 కోట్ల రూపాయలు డ్రా చేసుకొని కేవలం మోరీలు వేసి వదిలేశారు అని అన్నారు అతి త్వరలో ఈ రహదారి నిర్మాణం చేపట్టకపోతే భారతీయ జనతా పార్టీ తరపున పాద యాత్ర చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగరాజు, గాజుల మహేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, ఉప్పుల లింగయ్య, అంబటి రమేష్, యల్లబోయిన భిక్షం, సుధాకర్, సాయికృష్ణ, నవీన్ , నవీన్ పాల్గొన్నారు.